
# పుస్తక సమీక్ష

## జీవన యానంలో మైలురాళ్లు




**జీవన యానంలో** ప్రతి మనిషికీ తనకంటూ ప్రత్యేకమైన జ్ఞాపకాలు ఎన్నో ఉంటాయి. ఆత్మకథ అంటే జీవితం మొత్తానికి అక్షర రూపం ఇవ్వాల్సి ఉంటుంది. అదే జ్ఞాపకాలైతే అవి మంచి వైనా, చేదువైనా... ముఖ్యమైన వాటికే పెద్దపీట వేయాలి. అయితే వీటిని అక్షరీకరించడంలో మాత్రం నిజాయతీగా ఉండాలి. ఏమాత్రం భేషజాలకు పోకూడదు. ఈ మార్గాన్ని అను సరిస్తూ వారాల ఆనంద్ తాను జన్మించిన 1958 సంవత్సరం మొదలుకుని 2014 వరకు తన జీవితంతో పెనవేసుకున్న సంఘటనలను 'యాదోంకీ బారాత్' పేరుతో అక్షర బద్ధం చేశారు. కరీంనగర్ పట్టణంలో తాను పుట్టి పెరిగిన మిఠాయి దుకాణం వాతావ రణం మొదలుకుని, 2014 వరకు పోగు చేసుకున్న అపురూపమైన జ్ఞాపకాలను ఇందులో పేర్కొన్నారు. ఈ పుస్తకం చదివితే ఆనంద్ జీవితంతో పెనవేసుకున్న సాహిత్య, సామాజిక, సాంస్కృతిక చరిత్ర అవగతమవుతుంది. రచయిత చెప్పినట్టు జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం అంటే గతాన్ని నెమరువేసుకోవడం మాత్రమే కాదు.. తిరిగి జీవిం చడం కూడా!

### యాదోంకీ బారాత్

**రచన:** వారాల ఆనంద్
**పేజీలు:** 272; **ధర:** రూ. 250
**ప్రచురణ:** ప్రోజ్ పోయెట్రీ ఫోరం
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 94405 01281

## సామాన్యులే సమిధలు



**శేషాచలం** కొండలు అంటే తిరుమల వేంకటేశ్వర స్వామి, అందమైన తలకోన జలపాతాలు మాత్రమే కాదు.. ఎర్రచందనం అడవులూ గుర్తుకువస్తాయి. ఈ భూమ్మీదనే అరుదైన వృక్ష సంపద ఈ అడవుల సొంతం. ఈ చెట్ల దుంగలకు అంతర్జాతీ యంగా విపరీతమైన డిమాండ్. అందుకే ఎర్రచందనం దుంగలు, వాటిని సుదూర తీరాలకు చేర్చే దొంగలకు వార్తల్లో ప్రముఖంగా చోటు దక్కుతుంది. ఇంతటి విలువైన చెట్ల చుట్టూ అల్లుకున్న సాలెగూడును కళ్లకు కడుతూ 'రక్తచందనం' పేరుతో డా॥ వి.ఆర్.రాసాని నవలను రచించారు. ఈ నవల ఎర్రచందనం కోసం సాగే క్రీడలో సామాన్యులు ఎలా సమిధలవుతున్నారో ఆర్ద్రంగా వివరిస్తుంది. రోజురోజుకూ ఒక్క ఎర్రచందనం అనే కాదు, మానవ అభివృద్ధి క్రమంలో మొత్తం అటవీ సంపదే తరిగిపోతున్నది. ఈ నేపథ్యంలో రాసాని రాసిన ఈ నవల 'చెట్లకే రక్తం ఉంటే... మొత్తం భూమండలమే నెత్తుటి సముద్రమై పోతుందేమో' అనే ప్రశ్నను పాఠకుల మస్తిష్కాల్లో రేకెత్తిస్తుంది.

### రక్తచందనం

**రచన:** డా॥ వి.ఆర్.రాసాని
**పేజీలు:** 116, **ధర:** రూ. 150
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 98484 43610

## బుక్ షెల్ఫ్



### నారీమణులకు నీరాజనం

**సంపాదకులు:** సి.గంగ, డా.జె.చెన్నయ్య
**పేజీలు:** 191; **ధర:** రూ. 150
**ప్రచురణ:** శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు
**ప్రతులకు:** నవోదయ బుక్ హౌస్, నవచేతన పబ్లిషింగ్ హౌస్

## ఘనం.. పీవీ వనం



### విటమిన్ సి చెట్టు

కొత్త వాహనం చక్రాలను మొదటగా నిమ్మకాయలపై నడిపిస్తారు. వాహ నానికి పూజ చేసిన తర్వాత దిష్టి తగలకూడదని నిమ్మకాయలు వేలాడదీ స్తారు. నిమ్మకాయల దండలతో దేవతాలంకరణ చేయడం చూస్తూనే ఉన్నాం.

పూర్తిగా పండిన నిమ్మపండు బీరపువ్వు (పసుపు)రంగులో ఉంటుంది. ఎర్రగా, తెల్లగా, గులాబీ రంగులో పండే నిమ్మపళ్లు కూడా ఉన్నాయి. పసుపు పచ్చగా ఉండే నిమ్మపండు రంగుని 'లెమన్ ఎల్లో కలర్' అంటారు. ఈ రంగు ఎంతోమంది చిత్రకారులకు స్ఫూర్తి. ఇంప్రెషనిస్ట్ అయిన ప్రఖ్యాత కళాకారుడు మానెట్ చిత్రించిన 'స్టిల్ లైఫ్' సిరీస్‌లో 1880లో చిత్రించిన లెమన్ మాస్టర్ పీస్‌గా చెప్పుకొంటారు.

రుచికి పుల్లగా ఉండటంతో నిమ్మపండుని చాలా వంటల్లో ఉపయోగిస్తు న్నారు. పులిహోర, నిమ్మరసం– చక్కెర కలిపి చేసే షర్బత్, నిలువ పచ్చళ్లు మన ఇళ్లలో ఎక్కువగా చేస్తున్నారు. అందుకే నిమ్మకాయ లేని వంటిల్లు ఉండదంటారు. నిమ్మరసం, షర్బత్ తాగడం వల్ల ఎండకాలం వేడి నుంచి ఉపశమనం కలుగుతుంది. నిరాహార దీక్షలు, ఉపవాసాలు విరమించేందుకు నిమ్మరసం తాగిస్తారు.

నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెం ట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చుండ్రు, మొటిమలు, చర్మ వ్యాధులకు నిమ్మరసం దివ్యౌషధం. మలబద్ధకం, అజీర్ణం, జీర్ణ వ్యాధులు ఉన్నవాళ్లు నిత్యం నిమ్మ రసం తాగితే ఆ సమస్యలు తొలగిపో తాయి. చర్మ సౌందర్య సాధనకు నిమ్మకు సాటి లేదు. ముఖం మీద మృత కణాలను, జిడ్డుని తొలగించి మృదువుగా చేస్తుంది. అందుకే నిమ్మరసాన్ని సబ్బుల తయారీలో ఉపయోగిస్తారు.

నిమ్మసాగులో మన దేశం ప్రథమ స్థానంలో ఉంది. ఫింగర్, స్వీట్ లెమన్, మస్క్‌వెల్ల్, గజనిమ్మ మొదలుగునవి మనదేశంలో పండుతు న్నాయి. మా తోటలో దాదాపు 55 నిమ్మ చెట్లు ఉన్నాయి. బోదె చేసి, కలుపు తీసి, నీళ్లు పోస్తున్నాం. అందువల్ల ఏడాది పొడుగునా నిమ్మకాయలు కాస్తున్నాయి.

■ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు

(...13వ పేజీ తరువాయి)

అది ఎవరు?

## సమాధానం

న్యూజిలాండ్‌లో పాము కరువడంతో తన తండ్రి మరణించినట్టు అన సూయ చెప్పడంతో రుద్రకు అనుమానం మొదలైంది. నిజానికి న్యూజి లాండ్‌లో పాములు ఉండవు. ఆ విషయం తెలియని అనసూయ.. తాను విషప్రయోగంచేసి చంపిన తన కన్నతండ్రి చావును పాముకాటుగా ఏమార్చి దొరికిపోయింది. దీంతో అనసూయ తండ్రి మరణం ఎలా జరి గిందో ఎంబసీ ద్వారా రుద్ర రికార్డులు తెప్పించుకొన్నాడు. అలాగే, సత్య వంత్ మొబైల్‌లోని రిమోట్ మొబైల్ అప్లికేషన్ ద్వారా సావిత్రి మొబైల్ లింక్ అయ్యి ఉన్న విధానాన్ని ఫోరెన్సిక్ డేటా ద్వారా విశ్లేషించాడు. ఘటన జరిగిన ప్రదేశంలో పెనుగులాట జరగకపోవడం, సత్యవంత్, అనసూయ మధ్య కాల్ సంభాషణలు ఇలా మొత్తానికి రుద్ర ఈ కేసు సాల్వ్ చేశాడు. కాగా.. అలనాడు భర్త సత్యవంతుడి ప్రాణాన్ని యముడితో పోరాడి ఆనాటి సావిత్రి కాపాడుకొంటే, నేటి సత్యవంతుడు కట్టుకొన్న భార్యనే కడతేర్చాడని ఇరుగుపొరుగువారు బాధపడిపోయారు. మహా పతివ్రత అనసూయ పేరును చెడగొట్టిందని సావిత్రి చెల్లెలిని ఛీకొట్టారు.